## ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే ఉపేక్షించం

**ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి**

**ఎవరూ ప్రలోభాలకు గురికావొద్దు**

**మద్యం, డబ్బును ఇండ్లల్లో నిల్వ చేయొద్దు**

**నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్**

నల్లబెల్లి, అక్టోబర్ 18: ఎవరైనా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే ఉపేక్షించబోమని నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కన్నారావుపేట, బుచ్చిరెడ్డిపల్లె, నారక్కపేట, గుండ్లపహాడ్, రుద్రగూడెం, ఆసరవెల్లి గ్రామాలతోపాటు పోలింగ్ బూత్‌లను బుధవారం ఏసీపీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నదన్నారు. అన్ని రాజకీయ పార్టీల నా యకులతోపాటు ప్రజలు కోడ్‌ను ఉల్లంఘించొద్దన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా రాజ్యాంగం కల్పించిన తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి డబ్బు, మద్యం తరలించడం, ఇండ్లల్లో నిల్వ చేయడం నేరమని స్పష్టం చేశారు. అలాగే, బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు చేయొద్దని, గుడుంబా తయారు చేయడం, విక్రయించడం చేస్తే పీడీయాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై నైనాల నగేశ్‌తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆసరవెల్లిలో ఎన్నికల కోడ్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ తిరుమల్

## ఊరూరా ఘనంగా బతుకమ్మ సంబురాలు



దుగ్గొండి: మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న పెద్ది స్వప్న

**ఆటపాటలతో హోరెత్తించిన ఆడబిడ్డలు**

నర్సంపేట/నల్లబెల్లి/దుగ్గొండి, అక్టోబర్ 18: పట్టణంలోని డఫోడిల్స్ పాఠశాలలో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, గుంటి రజినీకిషన్, కౌన్సిలర్ బానాల ఇందిర, పాఠశాల చైర్మన్ చింతల నరేందర్, ప్రిన్సిపాల్ అజ్మీమొద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ రీటా, హెచ్ఆర్‌డీ విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, నల్లబెల్లి మండలంలోని నారక్కపేటలో బతుకమ్మ విగ్రహాన్ని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఆవిష్కరించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వక్కల మల్లక్క, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీలు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోర్తాల రామారావు, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, నాయకులు వక్కల చంద్రమౌళి, ఓదెల రవి, చెన్నమల్ల నర్సయ్య, వక్కల తిరుపతి పాల్గొన్నారు. దుగ్గొండిలోని బస్టాండ్ ఆవరణలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పాల్గొన్నారు.

**సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి**

నర్సంపేటరూరల్/నెక్కొండ: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లక్నేపల్లిలోని బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ అండ్ర వనజారెడ్డి అన్నారు. బిట్స్‌లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు డాక్టర్ వీఎస్ హరిహరన్, డాక్టర్ ఎల్ సంపత్, డీన్ విక్రంరెడ్డి, బిట్స్ సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, ఏవో సలేంద్ర సురేశ్, డాక్టర్ నారాయణ, ప్రిన్సిపాళ్లు పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్, జ్యోతి, భానురేఖ పాల్గొన్నారు. నెక్కొండలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో మహిళలు ఆటపాటలతో సందడి చేశారు.



నర్సంపేటరూరల్: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు, అధ్యాపకులు



అభివాదం చేస్తున్న రాణాప్రతాప్‌రెడ్డి, నాయకులు

## 'పెద్ది గెలుపే లక్ష్యంగా పని చేయాలి'

నర్సంపేటరూరల్, అక్టోబర్ 18: నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలోని యువత పని చేయాలని పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి చిన్నగురిజాలలో యూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పని చేసి పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో కనీస సౌకర్యాలకు నోచుకోని డివిజన్‌ను ఎమ్మెల్యే పెద్ది ఎంతో అభివృద్ధి చేశారన్నారు. సమావేశంలో సర్పంచ్ గడ్డం సుజాత-రాజు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగిశెట్టి కొమురయ్య, నాయకులు పోతు శంకర్, పిండి శ్రీను, మినుముల భిక్షపతి, చందా యాదగిరి, చిప్ప రాజు, పుప్పాల భీమయ్య, మధు, చిప్ప ప్రశాంత్, పుట్ట అఖిల్, మణికంఠ, సతీశ్, మహేందర్, వెంకటేశ్, దేవరాజ్, శ్రావణ్, రాజ్‌కుమార్, రాజేశ్ పాల్గొన్నారు.

## 'డిజిటల్ పేమెంట్ల ద్వారా చెల్లించాలి'

నర్సంపేటరూరల్, అక్టోబర్ 18: విద్యుత్ బిల్లులను వినియోగదారులు డిజిటల్ పేమెంట్ల ద్వారా చెల్లించాలని అసిస్టెంట్ ఇంజినీర్ సంపత్ కోరారు. బుధవారం మహేశ్వరంలో డిజిటల్ పేమెంట్లపై విద్యుత్ అధికారులు వినియోగదారులకు అవగాహన కల్పించారు. విద్యుత్ బిల్లులను కార్యాలయంలో కాకుండా ఇంటి వద్ద నుంచి స్మార్ట్‌ఫోన్ ద్వారా డిజిటల్ పేమెంట్ చేయొచ్చన్నారు. దీంతో వ్యయప్రయాసాలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పిట్ట కవిత, లైన్‌మెన్ మోహన్ పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి : సీఐ

దుగ్గొండి, అక్టోబర్ 18: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని దుగ్గొండి రూరల్ సీఐ పుల్యాల కిషన్ సూచించారు. దుగ్గొండి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజకీయ పార్టీల నాయకులకు బుధవారం స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

## అమ్మవారికి 108 రకాల నైవేద్యాలు



నర్సంపేటరూరల్: మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు

నర్సంపేట/నర్సంపేటరూరల్/నెక్కొండ/ఖానాపురం, అక్టోబర్ 18: దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా భక్తులు పట్టణంలో దుర్గాదేవి అమ్మవారికి బుధవారం 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని పూజించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, రావుల స్వరూప, నాగిశెట్టి ప్రణీత, తాళ్లపెల్లి కల్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, సంపూర్ణ, సుమ, రమాదేవి, సునీత పాల్గొన్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో అంచూరి కృష్ణమూర్తి, వంగేటి గోవర్ధన్, మాదారపు చంద్రశేఖర్, చకిలం కృష్ణమూర్తి పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం, ఇటుకాలపల్లి, ద్వారకపేట, సర్వాపురం, మాదన్నపేట, లక్నేపల్లి, ముత్తోజిపేట, భాంజీపేట, రాజుపేటలో దుర్గామాతకు భక్తులు నియమనిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 4వ రోజు అమ్మవారు భక్తులకు మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేట వేంకటేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను లలితాదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పగడాల రాంనర్సింహారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వరంగల్ భద్రకాళీ దేవస్థానం వేదపండితులు పవిత్రన్ శర్మ, చతుర్వేదుల అచ్యుత శర్మ ఆధ్వర్యంలో చండీహోమం చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

## ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలి



ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 18: ఉచితంగా అందించే వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మహేశ్వరం సర్పంచ్ మాడ్గుల కవిత-నిరంజన్‌రెడ్డి సూచించారు. మహేశ్వరం జీపీ కార్యాలయ ఆవరణలో సీఎస్‌సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. లేబర్ కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, చెవి, కంటి, విటమిన్-డీ3, లివర్ ఫంక్షనింగ్ పరీక్షలు, హెపటైటిస్-బీ, సీతోపాటు 50 రకాల వైద్య పరీక్షలను వైద్య సిబ్బంది ఉచితంగా చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ మానస, డీఏఎం దయాకర్, డీసీ సందీప్, సీసీ రమేశ్, ల్యాబ్ టెక్నీషియన్లు ప్రభాకర్, ప్రశాంత్, మధు, సౌజన్య, స్పందన, శ్రీనివాస్, అభిరామ్, రాంప్రకాశ్, ఎల్లయ్య, రాములు, కుమారస్వామి, దూడేలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బుర్రి తిరుపతి

## 'బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలి'

చెన్నారావుపేట, అక్టోబర్ 18: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆర్‌బీఎస్ మండల కన్వీనర్, పార్టీ ఎన్నికల గ్రామ ఇన్‌చార్జి బుర్రి తిరుపతి పిలుపునిచ్చారు. కోనాపురంలో గ్రామ అధ్యక్షుడు దొంగల రాజ్‌కుమార్ అధ్యక్షతన బుధవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపుకోసం పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. అభివృద్ధి, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ సుజాత సారంగం, ఎంపీటీసీ మహేందర్, బాణపురం రాజేందర్, బాబురావు, వార్డు సభ్యులు చిలువేరు రవి, బసవయ్య, సొసైటీ డైరెక్టర్ అనుముల రవి, మాజీ సర్పంచ్ కాసుల తిరుమలేశ్, మాజీ ఎంపీటీసీ నర్సయ్య పాల్గొన్నారు.

## ధర్మారావుపేట జీపీకి ఫ్రీజర్‌బాక్స్ వితరణ

ఖానాపురం, అక్టోబర్ 18: ధర్మారావుపేట జీపీకి గ్రామానికి చెందిన భగత్ యూత్ సభ్యులు ఫ్రీజర్‌బాక్స్ అందజేశారు. ఈ మేరకు సభ్యులు బుధవారం గ్రామపెద్దలు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వెన్ను పూర్ణచందర్‌కు ఫ్రీజర్ బాక్స్‌ను అందించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ భగత్ యూత్ సభ్యులు కొన్నేళ్లుగా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. సొంత నిధులు రూ. 60 వేలతో గ్రామానికి ఉపయోగపడే ఫ్రీజర్‌బాక్స్‌ను అందించడం అభినందనీయమన్నారు. భగత్ యూత్ స్ఫూర్తితో గ్రామాభివృద్ధికి యువత కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సభ్యులను అభినందించారు. భగత్ యూత్ అధ్యక్షుడు తండా రమేశ్, కర్ర రమేశ్, చైర్మన్ కత్తాల వెంకటేశ్వర్‌రావు, యాకస్వామి, పోతరాజు కరుణాకర్, తక్కళ్లపల్లి కరుణాకర్, దేవేందర్‌రావు, జినుక అశోక్, రమేశ్, కుమార్, రాజన్న, కృష్ణ పాల్గొన్నారు.



ఫ్రీజర్‌బాక్స్‌ను అందజేస్తున్న యూత్ సభ్యులు